**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.11.12.2021**

# <u>బందరు రోడ్డులోని అట్టిక గోల్డ్ షాప్‌లో దొంగతనానికి పాల్పడిన నిందితుని అరెస్ట్,</u>
# <u>నేరం జరిగిన 2 గం॥ల వ్యవధిలో నిందితుడిని గుర్తించిన విజయవాడ పోలీస్</u>

***నిందితుడి వద్ద నుండి చోరీకి పాల్పడిన రూ.60 లక్షల నగదు, 47 గ్రాముల బంగారం 1.5 కేజీల వెండి స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు దొంగతనాల నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు పాత నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్థులు మరియు అనుమానాస్పద వ్యక్తులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ క్రమంలో ది.11.12.2021వ తేదీన విజయవాడ మాచవరం పోలీస్ స్టేషన్ పరిధి, బందరు రోడ్డులో గల అట్టికా గోల్డ్ షాప్‌లో దొంగతనం జరిగినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు ఈస్ట్ డి.సి.పి. శ్రీ హర్షవర్ధన రాజు పర్యవేక్షణలో సి.సి.ఎస్. ఏ.డి.సి.పి. శ్రీ కె.శ్రీనివాసరావు, సెంట్రల్ ఏ.సి.పి. శ్రీ ఖాదర్ బాషా, సి.సి.ఎస్. ఏ.సి.పి. శ్రీ సి.హెచ్.శ్రీనివాసరావు గార్ల ఆధ్వర్యంలో వెంటనే అప్రమత్తమై సంఘటనా స్థలానికి చేరుకుని నేరం జరిగిన తీరును, క్లూస్‌టీమ్ ద్వారా సేకరించి ఆదారాలు మరియు సి.సి. కెమెరా ఫుటేజ్ ఆధారంగా అన్ని కోణాలలో దర్యాప్తును కొనసాగించి నేరం జరిగిన 2 గంటల వ్యవధిలోనే నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేసి అతని వద్ద నుండి చోరీకి పాల్పడిన చోరీ సొత్తు రూ.60 లక్షల నగదు మరియు 47 గ్రాముల బంగారం, సుమారు 1.5 కేజీల వెండి స్వాధీనం చేసుకోవడం జరిగింది.

<u>**నిందితుడి వివరాలు:**</u>

1) శిరికొండ జయచంద్రశేఖర్, తండ్రి రాంబాబు, వయస్సు:25 సం॥ కులం: దేవాంగ, రాణీగారితోట, కృష్ణలంక, విజయవాడ.

విచారణలో.. పై నిందితుడు విజయవాడ బందరు రోడ్‌లో గల అట్టికా గోల్డ్ షాప్‌లో గత కొంత కాలంగా పని చేయుచున్నాడు, తనకు ఉన్నటువంటి ఆర్ధిక సమస్యలకు తేలికగా డబ్బులు సంపాదించి ఆర్ధికంగా స్థిరపడాలనే దురుద్దేశ్యంతో గత రెండు నెలల నుండి కుట్రపన్ని అవకాశం కోసం ఎదురు చూస్తున్న నిందితుడు సుమారు 45 రోజుల క్రితం మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ మరియు ఇతర సిబ్బంది భోజనం సమయంలో లాకరు తాళాలు లాకరుకే పెట్టి ఉండటంతో ఎవరికి అనుమానం రాకుండా లాకరు తాళం, మెయిన్ డోర్ షట్టర్ తాళం మరియు బిల్డింగ్‌కు క్రింద వేసేటటువంటి తాళం మూడింటిని తీసుకుని వెళ్ళి పి.వి.పి. మాల్ సమీపంలో కీమేకర్ వద్ద మారుతాళాలు తయారు చేయించి పావు గంటలో అసలు తాళాలను వాటి స్థానంలో ఎవరికీ అనుమానం రాకుండా పెట్టి వేసి అప్పటి నుండి గోల్డ్ షాప్‌లో ఎక్కువ మొత్తంలో బంగారం మరియు నగదు ఉంటుందా అని ఎదురు చూస్తూ ఉండగా ది.10.12.2021వ తేదీన గోల్డ్ షాపు నందు వివిధ బ్రాంచ్‌ల నుండి తీసుకుని వచ్చిన బంగారం, వెండి మరియు నగదు లాకరులో పెట్టడాని గమనించిన నిందితుడు ఇదే నేరం చేయుటకు మంచి అనువైన సమయం అనుకున్న నిందితుడు సాయంత్రం గోల్డ్ షాపు తాళాలు వేసి వెళ్ళిన తరువాత ది.11.12.2021వ తేదీన రాత్రి సుమారు 1.30 గంటల సమయంలో నిందితుడు తన ముందస్తు పథకం ప్రకారం ముందే తయారు చేసి పెట్టుకున్న నకిలి తాళాలను ఉపయోగించి మొదట క్రింది గేటు తాళాం, తరువాత రెండవ అంతస్థులో ఉన్న మెయిన్ డోర్ తాళంను తీసి ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు తాళం కప్పను రాయితో పగలకొట్టి దానిని దొంగలు బలవంతంగా పగల కొట్టి తెరిచారని నమ్మించాలని తాళం తన వద్ద ఉన్న లాకరు మారు తాళం సహాయంతో లాకరు తాళం తెరచి అందులో ఉన్న రూ.60 లక్షల నగదు, 47 గ్రాముల బంగారం 1.5 కేజీల వెండిని తనతో తెచ్చుకున్న రెండు బ్యాగ్‌లలో వేసుకుని లాకరు డోరు దగ్గరకు వేసి అక్కడ నుండి తిరిగి ఎవరికీ అనుమానం రాకుండా షట్టరును దించి దొంగలించిన సొత్తును తీసుకుని తన ఇంటికి వెళ్ళి తన వద్ద ఉంచుకుని ఈ రోజు ఉదయం తన స్నేహితుడు అయిన నాంగేంద్ర(పాల వ్యాపారం చేస్తాడు)కు ఫోన్ చేయగా తను బయట ఉన్నానని చెప్పడంతో తన ఆఫీసుకు సంబంధించిన డాక్యుమెంట్స్ బ్యాగ్ తన వద్ద ఉంది అది మీ ఇంటిలో పెడుతున్నాను అని చెప్పి నాగేంద్ర తల్లి ఇంటిలో ఉన్న సమయంలో అమెకు ఇచ్చి మరలా యధావిధిగా ఎవరికీ అనుమానం రాకుండా రోజు వచ్చే సమయానికే ఆఫీసుకు రావడం జరిగింది.

*(మిగతాది తరువాత పేజీలో....)*

**నేరం చేధించిన విదానం:**

మాచవరం పోలీసు వారికి వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు ఈస్ట్ డి.సి.పి. శ్రీ హర్షవర్ధన రాజు పర్యవేక్షణలో సి.సి.ఎస్. ఏ.డి.సి.పి. శ్రీ కె.శ్రీనివాసరావు, సెంట్రల్ ఏ.సి.పి. శ్రీ ఖాదర్ బాషా, సి.సి.ఎస్. ఏ.సి.పి. శ్రీ సి.హెచ్.శ్రీనివాసరావు గార్ల ఆధ్వర్యంలో సంఘటన స్థలానికి చేరుకుని నేరం జరిగిన తీరు మరియు చుట్టు ప్రక్కల పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి మరియు షట్టర్ మరియు లాకరు తెరవబడిర విధానాన్ని బట్టి ఇది ఆంతరంగికుల పనే అని భావించి అన్ని కోణములలో దర్యాప్తు చేపట్టి మొదట గోల్డ్ షాప్‌లో పని చేస్తున్న సిబ్బందిని అందరిని లోతుగా విచారించగా నిందితుడు అయిన జయచంద్రశేఖర్ మీద అనుమానంతో అతన్ని క్షుణ్ణంగా విచారించగా నిందితుడు తను చేసినటువంటి నేరమును ఒప్పుకొని చోరీ సొత్తును తన స్నేహితుడి ఇంటి వద్ద పెట్టినట్లు చెప్పడంతో చోరీ సొత్తును నిందితుడు చెప్పిన ప్రకారమే స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తు:**

1) రూ.60 లక్షల నగదు
2) 47 గ్రాముల బంగారం
3) 1.5 కేజీల వెండి స్వాధీనం.

పై కేసు దర్యాప్తులో భాగంగా నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేయడంలో చురుగ్గా వ్యవహరించిన విధి నిర్వహణలో ప్రతిభ చూపిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారు అభినందించడం జరిగింది.

-- xx --